తారలు చీకటి ఆకాశంలో దేవతలు వెలిగించిన దీపాల్లా మెరుస్తున్నాయి. ఆకాశం పందిరి క్రింద మేడమీద గదిలో, ఉద్వేగపూరిత మనసుతో పచార్లు చేస్తున్నాడు పాండురంగం. తొలిరాత్రి భార్యతో పంచుకోబోయే మధురానుభూతిని ఊహిస్తూ తేలిపోతున్నాడు. అతని మనసులో తొలి అనుభవాన్ని చవిచూపిన అర్చన పదేపదే ప్రత్యక్షమవుతోంది.

క్రింద గదిలో... తెల్లచీరెతో పున్నమి వెన్నెల్లాంటి మల్లెలతో అందానికి నిర్వచనంలా తయారై... మురిపాల గ్లాసుతో, మువ్వల నేపథ్య సంగీతంతో... నింగి నుంచి దిగిన చందమామలా వచ్చి కౌగిలిలో కరిగిపోనున్న శ్రావ్యకోసం వెయ్యిమనసులతో ఎదురుచూస్తున్నాడతను.

శ్రావ్య! ఎంతందమైన పేరు! పేరుకి అందం తెచ్చే సొగసు ఆమె స్వంతం. అందుకే డిగ్రీ రెండో సంవత్సరంలో చదువుకి స్వస్తి చెప్పి వ్యవసాయంలోకి దిగిన పాండు... తనకంటే ఎక్కువ చదువుకున్నదని మథనపడుతూనే శ్రావ్యని పెళ్లాడాడు.

నిరీక్షణలో కాలం చాలా నెమ్మదిగా గడుస్తోంది. అతని ఆలోచనలు పెళ్లినాటి సరదాల్లోకి ఎగిరిపోయాయి. పెళ్ళిలో హరి అనే స్నేహితుడు ''గీతగోవిందం'' కానుకగా ఇచ్చాడు. పేరు చూడగానే, ''ఏరా హరీ! నన్ను ఈ క్షణమే సన్యాసం పుచ్చుకోమంటావేరా?'' అన్నాడు పాండు.

# వక్రరేఖ

డా. శాంతిశ్రీ



''అంత ఖర్మ నీకేం పట్టలేదు గానీ... సప్తపది తరువాతే అష్టపది అవసరంరా. శోభనం రాత్రి ఆ తాత్పర్యాలు వరుసగా చదివెయ్. కామంలోనే మోక్షం వెతుక్కోరా పిచ్చికన్నా!'' అన్నాడు హరి. అది గుర్తొచ్చి, అల్మరాలోంచీ గీతగోవిందం అందుకున్నాడు పాండురంగం.

ఆరుబయట లైటు క్రింద కుర్చీలో కూర్చుని తెరిచాడు. అష్టపదులన్నీ తెలుగు లిపిలో అచ్చువేసిన సంస్కృతం. అన్నిటికీ అచ్చ తెలుగులో తాత్పర్యాలు ఉన్నాయి. ఒక్కో పేజీ తిరగేస్తూ 'చందన చర్చిత' దగ్గర ఆగిపోయాడు.

''అవును! అది పెళ్లి చూపుల్లో శ్రావ్యపాడిన పాట! తనకి ఊహ తెలిసినప్పటి నుంచీ వింటున్న పాట! మళ్లీ మళ్లీ వినాలనిపించే పాట! ఇంతకీ ఆ పాటకి అర్థమేమిటో?!''

తాత్పర్యం పూర్తిగా చదివేసరికి పాండురంగం రక్తం వేగంగా ప్రవహించసాగింది. చకచకా తాత్పర్యాలన్నీ చదివేశాడు. అతని నరనరానా వర్ణనానుభూతిని పొందాలన్న తహతహ ఎక్కువైంది.

'ఈ పాటకి అర్థం శ్రావ్యకే తెలుసా?''

బి.ఏ., తెలుగు, సంస్కృతం ఆప్షనల్! తెలియకుండా ఉంటుందా? మరి ఇప్పుడు చదివిన తనే ఇంత 'ఇదై'పోతుంటే శ్రావ్య ఇంతకాలం ఎలా నిగ్రహించుకుంది? అసలు నిగ్రహించుకుని ఉంటుందా?... బోలెడు ప్రశ్నలు!

భర్త తనకంటే అన్నిటా అధికుడుగా ఉండాలని ప్రతి యువతీ కోరుకుంటుందట! మరి ఆమె తనకంటే తక్కువ చదువుకున్నవాడిని భర్తగా ఎందుకు అంగీకరించింది?

వరకట్నం తక్కువనేనా? లేక... ఆమె జీవితంలో అగాథమేమనా ఉందా? అతని మస్తిష్కంలో వేసవికాలపు గంగానదిలా వేగంగా ప్రవహిస్తున్న ప్రశ్నలు! అతని ఉత్సాహం చల్లారిపోయింది.

శ్రావ్య కాళ్ల వెండిగజ్జెల సవ్వడి కూడా అతను గమనించలేదు. ఆమె అతని భుజంపై చెయ్యివేసింది. చటుక్కున తేరుకుని, ఎదుట ఉన్న సౌందర్యాన్ని చూస్తూ ''దేవిగారికిప్పటికి తీరిందన్నమాట!'' ముఖాన నవ్వు పులుముకుని అన్నాడే గానీ... తొలిరాత్రి అంత చొరవగా భార్య భర్తని తట్టి పిలవటం... ఎంతో సిగ్గు పడాల్సింది పోయి ఇంత బరితెగించటమా? కొత్త ప్రశ్న పుట్టుకొచ్చింది!

''సారీ అండీ! నాకు మాత్రం రావాలని

లేదా? ఏదీ... పిన్నిగార్లు వాళ్ల తొలిరాత్రుల కథల చెప్తూ కదలనిస్తేనా?''

''పోన్లే ఇప్పటికైనా వదిలారు. అవునూ... చదువులో, అతదంలో నేను నీకంటే తక్కువే అయినా నన్ను పెళ్లిచేసుకోటానికి ఎందుకొప్పుకున్నావు?'' ఆమె మబుకాన్ని చూపుడు వేలితో తాకి అన్నాడు పాండు. అతనిలోని న్యూనతా భావం బయటపడుతోంది.

శ్రావ్య నవ్వి ఊరుకుంది.

''ఓ పాటపాడవా? ప్లీజ్!''

మరుగ్గా చూసిందామె. ''ఎవరైనా పెళ్లిచూపులప్పటి ప్రశ్నలు శోభనం రాత్రి అడుగుతూ టైం వేస్టు చేసుకుంటారా? అసలు మీకేం తెలియదు'' సిగ్గుతో అతని గుండెల్లో గువ్వపిట్టలా ఒదిగిపోయింది.

''నీకు అష్టపదులన్నీ వచ్చా? ఏదీ... ఒకటి పాడవూ?''

కాసేపు బ్రతిమాలించుకుని ''ధీరసమీరే యమునాతీరే'' పాడింది శ్రావ్య. ఆమె పాట ప్రారంభించగానే తాత్పర్యం గుర్తుచేసుకుంటూ వినసాగాడు పాండు.

''మంచి పిరుదులు గల రాధా!... గోపికల పెద్దపెద్ద పాలిండ్లను మర్దించి... కదులుతున్న వేతులతో వనమాలి నీకోసం యమునా తీరంలో వేచి ఉన్నాడు... మదనకేళి సమయంలో కదులుతూ చాలా చప్పుడు చేసే నీకాలి అందెను తీసివెయ్యి... ఓ పచ్చనిమేని ఛాయగల రాధా!... నీవు ఉపరతి సలుపుతున్నప్పుడు నీ మెడలోని తెల్లని ముత్యాల హారాలు నల్లని కృష్ణుని వక్షస్థలం మీద పడుతూ... రాధా! జారిపోయిన చీరతో, తీసివేసిన మొలనూలుతో, నగ్నమైన మొలతో సంతోషానికి నిధివంటి నీ శరీరాన్ని చిగురాకుల శయ్యగా ఉంచు... స్వామి కోరికను తీర్చు!'' తాత్పర్యం తెలుసుకున్నాక పాటవింటూ మైమరచిన పాండు— ''చాలా బాగా పాడావు! ఈ పాటకు అర్థం కూడా తెలుసా?'' సరసంగా అడిగాడు.

''ఛీ పాండీ! ఒట్టి చిలిపి!'' సిగ్గులమొగ్గే అయింది శ్రావ్య.

''అంటే... అర్థం తెలుసన్నమాట!'' మనసులోనే గుండెలు బాదుకున్నాడు పాండు.

క్రింద హాల్లో గడియారం పన్నెండు గంటలు కొట్టింది. పాండు మంచం మీద కూర్చున్నాడు. ప్రక్కనే శ్రావ్య. ఇద్దరి మధ్యా మౌనం.

శ్రావ్య చొరవగా అతని మెడ చుట్టూ చేతులువేసి, అతని పెదవులపై గాఢంగా ముద్దు పెట్టుకుంది.

ఆ క్షణంలోనే అతని మనసు రెండుగదులుగా విడిపోయి, ఒకటి ఆమె గతం గురించిన ఆలోచనల్లో, రెండవది తక్షణ కార్యక్రమంలో నిమగ్నమయ్యాయి. ఆమెను గట్టిగా చుట్టేసి, ఆమె పెదవుల స్పర్శకు ప్రతిస్పందిస్తూ క్రింది పెదవిని చిన్నగా కొరికాడు.

''యస్‌స్‌స్... బ్బా!'' అన్నదే తప్ప అతన్ని తోసెయ్యలేదు. ఆమె తలను తలగడపైకి చేరుస్తూ'' పెదవికాటు నొప్పెస్తోందా? సారీ అన్నాడు.

క్రియలు వెంటవెంటనే జరిగిపోతున్నాయి. తెల్లచీరె తెల్లపంచె కలగలిసి మంచం ప్రక్కన నేలమీద వెన్నెల పోగులా ఉన్నాయి.

ఆమని రాకకోసం ఎదురుచూస్తున్న కోయిలలా...

చంద్రునికై తపిస్తున్న తారలా... స్వాతివినుకు కోసం ఆర్తిగా ఎదురుచూస్తూన్న ముత్యపు చిప్పలా... జీవిత పర్యంతం మధుర జ్ఞాపకంగా మిగిలిపోయే అనుభూతికోసం అరమోడ్పు కళ్లతో ఆతృతగా ఎదురుచూస్తోందామె!

## ఈ వారం శృంగారకథ

వెచ్చని స్పర్శ... హృదయంపై పన్నీటి జల్లులాంటి ఆనందం...

కళ్లు తెరిస్తే స్వర్గం చేజారిపోతుందేమోనన్న భయం...

అతన్ని చుట్టేసిన చేతుల బిగిసడలించలేని అశక్తత... ఒకటి... రెండు... క్షణాలు గడుస్తున్నాయి. శ్రావ్య హృదయం శ్రావ్యంగా మౌనగీతం ఆలపిస్తోంది!

పాండు పరిస్థితి తద్భిన్నంగా ఉంది. 'తొలిరాత్రి... తొలిసారి... ఏ అవరోధం లేకుండా స్వర్గపుటంచులు అందుకోవటం అసంభవం! తొలికలయికలో అర్చన బాధతో కెవ్వుమనలేదూ?! ఆమె కళ్లలో నీళ్లు చిప్పిల్ల లేదూ?!' అని ఒకటే మథన!

మూడు... నాలుగు... అయిదు... క్షణాలు గడిచాయో లేదో జల్లు కురిసింది. మేఘాలు అదృశ్యమయ్యాయి. ఆమె అర్ధాంతరంగా ముగిసిన తియ్యటి కలలోంచి స్పృహలో కొచ్చేసరికి... పాండురంగం తలవంచుకొని కూర్చుని ఉన్నాడు.

''మొదటిసారి అంతేనట. ఫీలవకండి'' అతని ఛాతీ పై వెంట్రుకల్లో వేళ్లుజొనిపి ఆడుకుంటూ అందామె.

''ఈవిడ మౌనంగా ఉంటే ఎంతబావుణ్ణు!'' ఆమె ప్రతిమాట తన గుండెల్లో కలుక్కున గుచ్చుకుంటున్నాయి. సమాధానంగా నిట్టూర్చాడతను. పది నిమిషాల తరువాత.

''తొలిరాత్రి ఒక్కసారే అని ఏ శాస్త్రంలోనూ రాయలేదు. సూర్యుడొచ్చి కిరణాల చేతుల్తో తట్టి లేపేవరకూ ఇది తొలిరాత్రే... మనరాత్రే!'' అంటూ లతలా అతన్నల్లుకుపోయి, పెదవులపై ముద్దుపెట్టి... నాలుకతో పెదవులపై ప్రేమభాష వ్రాయసాగింది శ్రావ్య. తపనలు తీరి చేరయ్యేసరికి తొలికోడికూసింది. మంచుకడిగిన ముత్యంలా ఆనందపారవశ్యంతో మత్తుగా నిద్రలోకి జారింది శ్రావ్య.

వెంటాడుతున్న నిద్రని ఆపుకుని మరీ ఆలోచిస్తున్నాడు పాండు. ఒక్కసారి భార్యవైపు చూశాడు. ఆ అందమైన ముఖంలో పొంగుతున్న అమాయకత్వం, స్వచ్ఛతలకు అతని మనస్సు క్షణంపాటు విచక్షణకు గురై మళ్లీ మామూలుగా మారిపోయింది. తొలికలయిక చిహ్నాల అన్వేషణకుద్యుక్తుడయ్యాడు పాండు. ఆ క్షణంలో కత్తి నిలువునా గుండెల్లో గుచ్చినా మెలకువరానంతటి గాఢనిద్రలో ఉందామె.

★ ★ ★

మధ్యాహ్నం రెండుగంటలకు ఇంటికి బయలుదేరాడు డా. నివాస్. అతను పేరున్న హిప్నోథెరపిస్టు కూడా. పాండురంగం వాళ్ల కుటుంబానికి ఫామిలీ డాక్టరతను.

''నమస్తే డాక్టర్ గారూ!'' అంటూ ప్రవేశించాడు పాండురంగం.

''ఏమిటోయ్ పాండూ! ఊళ్లో అంతా కులాసాయేనా?''

''అంతా బాగున్నారండి. నేను ఒక సందేహం తీర్చుకోవడానికి వచ్చానండి'' అన్నాడు ఫీళ్లు నములుతున్నట్లు.

''ఏమిటది?''

''కోప్పడరు కదా?''

''ఏం? మళ్లీ వెండి బంగారాలు తెచ్చుకున్నావా?'' గనోరియా, సిఫిలిస్‌లకు అవి కోడ్ పదాలు డాక్టర్ల భాషలో.

''లేదండి. డాక్టర్‌గారూ! ఒకమ్మాయి కన్నెపిల్ల అవునో కాదో తెలుసుకోవాలంటే ఎలా?''

''ఇప్పుడెందుకొచ్చిందీ ధర్మసందేహం?''

తొలిరాత్రి నుండీ భార్య గురించి తన మనసులో మెదిలిన అనుమానాలన్నీ వివరంగా చెప్పాడు పాండు.

"వివరంగా చెప్తాను, సాయంత్రం రారాదూ?"

"నిన్నట్నించీ టౌన్లోనే ఉండిపోయానండి. ఈ రోజుదయం కూడా మీరు లేరు. మనసుండబట్టలేక డా. సాయిరాం గార్ని సంప్రదించాను. ఆయనన్నమాటల్తో నా గుండె జారిపోయింది" డీలా పడిపోయాడు పాండు.

"ఏమిటంత ప్రమాదం? ఆయనేమన్నా డేమిటి?"

"మీకు చెప్పినట్లే వివరంగా చెప్పాను. నువ్వు మోసపోయావు. ఆ అమ్మాయి కన్యకాదు. అఖిలం నీకు దొరక్కుండా నాటక మాడుతోంది అన్నారండి."

"అది విని నీ గుండెలు జారిపోయాయి. అంతేనా! చూడు పాండూ! ఈ సెక్స్ స్పెషలిస్టులు మిడిమిడి జ్ఞానం కూడా లేకుండా నిర్ణయాలు ప్రకటిస్తుంటారు. ఎనీవే... నువ్వోసారి ఆమెను తీసుకురా! పరీక్షల ద్వారా ఆమె కన్యత్వాన్ని తేల్చుకునే అవకాశం ఇప్పుడెటూ లేదు. కానీ... హిప్నోటైజ్ వేసి, ఆమె గతంలో ఏమైనా పొరపాట్లుంటే తెల్చుకోవచ్చు!" అన్నాడు డా. నివాస్.

★ ★ ★

శ్రావ్య గదిలోపల ఉంది.

"చూడు పాండురంగం! ఆమె మచ్చలేని గుణగణాలు కలది. పదేళ్ల వయసునుంచీ సైకిలింగ్ అలవాటుంది. స్పోర్ట్స్‌లో కూడా చాలా యాక్టివ్. కరాటే కూడా కొన్ని నెలలు ప్రాక్టీస్ చేసిందట! వీటిలో దేనివల్లనైనా ఆమె కన్నెపొర ఛిద్రమై ఉండవచ్చు. అదిలేని ప్రతి యువతీ శీలం కోల్పోయినట్లు... ఈ మోడరన్ యుగంలో భావించరాదు!" అన్నాడు డా. నివాస్.

"అది సరేనండీ! టౌన్లో అయిదేళ్లుండి కాలేజీలో చదివిన పిల్ల శీలం నిలుపుకోవటం అసాధ్యమట!"

"అని ఎవరన్నారు?"

"ఆ డాక్టర్ గారేనండీ!"

"దయచేసి ఇంకా అతన్ని డాక్టర్ అనకు. వైద్య వృత్తినే అవమానించినట్లవుతుంది. శీలం కోల్పోవటానికి పల్లె, పట్నం అని తేడాల్లేవు. చదువుతో ప్రమేయం లేదు. అసలు తనంతట తానై ఒప్పుకుంటే తప్ప ఏ యువతి శీలాన్నీ అంచనా కట్టలేరెవ్వరైనా! ఇంగ్లీషులో ఓ సూక్తి ఉంది తెలుసా? దాని అర్థం "అమ్మ నిజం! నాన్న నమ్మకం!" అని. ఇదెందుకు చెప్పానో తెలిసిందా?" పాండురంగానికి తెలిసినట్లే ఉంది. అంతే కాదు, చాలా లోతుగా ఆ అర్థం గుండెల్ని తాకింది.

ఇప్పుడు మరో కోణం కూడా చెబుతాను. ఆమె నిజంగా ఆరితేరినదై ఉంటే... శోభనం రాత్రి నీ తృప్తి కోసం గావుకేక పెట్టి ఉండేది. మరోమాట! ఏ ఆడపిల్లా కావాలని తన శీలాన్ని కోల్పోదు. అమాయకంగానో, అతని నమ్మకంతోనో మోసపోతుందే తప్ప. స్త్రీకి సహనానికి పదిరెట్లు నిగ్రహం ఉంటుంది. పదేళ్లు కాపురం చేశాక కూడా కట్టుకున్న మొగుణ్ణి 'ఇంకా కావాలని' అడగటానికి అశక్తురాలు సగటు భారతస్త్రీ! అదే చాలామంది మొగుళ్ల, మగాళ్ల అదృష్టం. నిగ్రహం కోల్పోయి నీతి తప్పేది ఎక్కువగా మగవాళ్లే! చివరిగా... ఆమె కన్యత్వ నిర్ధారణ కోసం ఇంతగా ఆలోచిస్తున్నావు, నీ శీలం గురించి ఆమెకు అనుమానం వస్తే కూడా నా దగ్గరకు వచ్చే వాడివా? అంతరాత్మని చంపుకుని పురుషాధిక్యత ప్రదర్శించటం కాదు మగతనమంటే! మానవత్వంతో మనిషిలా ప్రవర్తించటం. నేను కొంచెం ఘాటుగా చెప్పానేమో, ఫీలవకు. అర్థం లేని ఆలోచనలతో జీవితాన్ని దుఃఖమయం చేసుకోకు" అన్నాడు డా. నివాస్.

ఇప్పుడతనికి శ్రావ్య మీద ఏ అనుమానమూ లేదు. అతని మనస్సు ఆమెపట్ల నిర్మలమైన భావాల్ని నింపుకుంది. తేలికపడిన మనసుతో బయటకు నడిచాడు భార్యతో.

"సినిమాకెళ్దామా?" ఉత్సాహంగా అన్నాడు.

భర్త స్థాయినెలా అర్థం చేసుకోవాలో ఆలోచిస్తూనే తలూపింది శ్రావ్య.

ఇద్దరూ సినిమా చూస్తున్నారు. చాలా ఆసక్తిగా ఉంది సినిమా. ఇంతలో ప్రక్కనే ఓ పిల్లవాడు ఏడున్నర శృతిలో ఏడుపు మొదలెట్టాడు.

"డాడీ! దగ్గరకెళ్లు!" అంటూ బిడ్డనందించింది తల్లి, భర్త బయటికి తీసుకు వెళ్ళాడు.

ఇంటర్వెల్‌లో చూశాడు పాండురంగం... ఆ దంపతులు సాయిరాం, అర్చన!

పాండురంగం మనసులో ఒకే ఒక ప్రశ్న!

"మోసమంటే ఏమిటి? శీలానికి నిర్వచనమేమిటి?" ■

## శిల్పాశిరోద్కర్ సెక్సీ ఫోజులు ఇవ్వదట



"సెక్సీగా నటించడం నాకు అభ్యంతరం ఏమీ లేదు కాని కథపరంగా సెక్సీ ఫోజులు ఇవ్వాల్సి వస్తే ఇస్తాను. ప్రతి సీన్‌కి సెక్సీ ఫోజులు ఇక ఇవ్వమంటే ఇవ్వను" అని చెబుతుంది శిల్పా శిరోద్కర్.

ముందుగా నేను సినిమాల్లోకి రాంగానే నాతో సెక్సీగా నటింప చేశారు దర్శకుడు. దాంతో ప్రేక్షకులలో నా ఇమేజ్ పోయింది. సమాజంలో నన్ను అందరు నీచంగా చూస్తున్నారు. అందుకే ఇక నేను సెక్సీగా ఫోజులు ఇవ్వదల్చుకోలేదు.

నా ఈ నిర్ణయానికి దేవుడు తోడు ఇస్తే నేను తప్పకుండా విజయం సాధిస్తాను.